www.mb9news.in
R.NO : TS-11-0011054

# మన భద్రాద్రి న్యూస్

మన అక్షరం ....... ప్రజల ఆయుధం

డిజిటల్ తెలుగు దినపత్రిక

సోమవారం 24, జూన్ 2024

## తెలంగాణలో ముగిసిన డీఎస్సీ దరఖాస్తుల ప్రక్రియ




2 లో..

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో

# దుక్కిటెద్దు మృతి

- వ్యవసాయానికి ఉపయోగపడే ఎద్దు మృతి చెందడంతో రైతు కంట కన్నీరు
- సుమారు 80 వేల రూపాయలు విలువ గల ఎద్దు మృతి
- మరో ఎద్దు కొనలేని పరిస్థితిలో పేద రైతు
- ప్రభుత్వం తరుపున ఆర్థిక సహాయం అందించాలని వేడుకోలు



2 లో

తిరుమలాయపాలెం, మన భద్రాద్రి న్యూస్, జూన్ 23

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ప్రతి సంవత్సరం విద్యుత్ ఘాతంతో ఏదో ఒక విధంగా ముగజీవాలు మృతి చెందుతూనే ఉన్నాయి. అయినప్పటికీ విద్యుత్ అధికారులలో ఎటువంటి చలనం లేకపోగా మరమత్తులకు కూడా నోచుకోవడం లేదు.

## ఛత్తీస్ ఘడ్ లో బయటపడ్డ మావోయిస్టుల భారీ డంప్

నకిలీ నోట్ల మిషన్లు, ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్న బలగాలు



2 లో..

## కోతుల దాడిలో పలువురికి గాయాలు



2 లో..

## నిరుపేదలకు కొండంత అండ నేస్తం

- నేస్తం చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం
- బూర్గంపహాడ్ మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత

2 లో..




## సంవత్సరంలోపే అన్ని సమస్యలకు పరిష్కారం

- అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు
- ఖమ్మం రూరల్ మండల పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- రుణమాఫీని స్వాగతిస్తూ ఆరెంపుల గ్రామంలో మంత్రికి పాలాభిషేకం



2 లో..

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో దుక్కిటెద్దు మృతి

ప్రతి సంవత్సరం మూగజీవాలు చనిపోవడంతో వ్యవసాయ రైతులు రోడ్డున పడుతున్నారు. వ్యవసాయం మొదలుపెట్టే సమయంలో ఇలా రైతుల దుక్కటెద్దులు చనిపోవడం, వ్యవసాయానికి ఎడ్లను కొనుక్కోలేక వ్యవసాయాన్ని కూడా మూలన పడేస్తున్నారు రైతులు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ఓ రైతు దూకిటెద్దు మృతి చెందింది. తిరుమలాయపాలెం మండలం, ఏనే కుంట తండా (రేకుల తండా ) గ్రామానికి చెందిన బానోత్ లీల చెందిన ఎడ్లు మేతమే స్తుండగా విద్యుత్తు తీగలు తెగిపడి ఉండటంతో విద్యుత్ ఘాతానికి గురై సుమారు రు.80 వేల విలువ గల ఎద్దు మరణించడం జరిగిందని బాధితురాలు తెలిపారు. వ్యవసాయానికి జీవనాధారమైన ఎద్దు మా



కుటుంబ సభ్యులలో ఒకరిగా చూసుకునే మూగజీవి మరణించడంతో కుటుంబములో సభ్యున్ని కోల్పాయమని బాధితులు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు. తనకు వ్యవసాయ పనులకు ఉపయోగపడే ఎద్దు మృతి చెందడంతో వ్యవసాయం ఎలా చేసుకోవాలో అని కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నాడు. ప్రభుత్వం తరుపున ఆర్థిక సహాయం అందించాలని అన్నారు.

# నిరుపేదలకు కొండంత అండ నేస్తం



**బూర్గంపహాడ్, మన భద్రాద్రి బ్యూరో, జూన్ 23 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం విద్య, వైద్య రంగాల్లో నిరుపేదలకు కొండంత అండగా ఉంటూ ఆపన్న హస్తంగా ఆర్థిక సహాయం చేస్తూ నేస్తం చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత అన్నారు. ఆదివారం మోరంపల్లి బంజర గ్రామంలో నేస్తం వెల్ఫేర్‌హౌ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నెల్లెల వెంకన్న కుటుంబ సభ్యులకు 4 లక్షలు 44 వేల రూపాయల విలువ గల చెక్కు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామ కొండారెడ్డి మాట్లాడుతూ మోరంపల్లి బంజర గ్రామానికి చెందిన నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు నెల్లెల వెంకన్న గత మూడు సంవత్సరాల క్రితం తీవ్ర అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించేందుకు వాళ్ళ కుటుంబానికి అండగా నిలిచేందుకు నేస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వెంకన్న ఫ్యామిలీ పేరుతో ఒక వాట్సప్ గ్రూపును ఏర్పాటు చేసి దాతల సహకారంతో 3,16,000 వేల రూపాయల ఆర్థిక సాయం చేయడంతో వాటిని ట్రస్ట్ ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాల క్రితం వడ్డీకి ఇచ్చి నేటికీ సుమారు 4,44,000 రావడం వలన ప్రస్తుతం ఇంటర్ చదువుతున్న వెంకన్న కుమార్తె హాసిక కు ఉపయోగంగా ఉంటుందని చెక్కును అందజేసినట్లు అన్నారు. ట్రస్ట్ సభ్యులతో కలిసి బాధిత కుటుంబ సభ్యులకు జడ్పిటిసి శ్రీమతి కామిరెడ్డి శ్రీలత తో పాటు పలువురు చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బూర్గంపాడు మండల జడ్పిటిసి శ్రీమతి కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూ మోరంపల్లి బంజర గ్రామంలో నేస్తం చారిటబుల్ ట్రస్ట్ ను చూసి మరొక రెండు చేయూత ట్రస్ట్, అంబేద్కర్ యూత్ ట్రస్ట్ లు ఏర్పాటు చేసి ఎంతో మంది నిరుపేదలకు తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తూ నిరుపేదలకు అండగా నిలుస్తున్నారని ఆమె అన్నారు. సేవా గుణం కలిగిన వారు ట్రస్టులు నిర్వహించి నిరుపేద కుటుంబాల్లో వెలుగును నింపుతు ముందుకెళ్తున్న తీరు అభినందనీయమన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. మాజీ ఎంపీపీ కైపు రోశి రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ల రెడ్డి, ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామకొండ రెడ్డి, స్థానిక జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం కే ఆదినారాయణ , రిటైర్డ్ హెచ్ఎం కొండ్రు వెంకటేశ్వర్ల రావు, మోరంపల్లి బంజర మాజీ సర్పంచ్ భూక్య దివ్యశ్రీ, గ్రామ పెద్దలు మేడగం లక్ష్మీనారాయణ రెడ్డి, కైపు సుబ్బిరామిరెడ్డి, సారెడ్డి దామోదర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ చేయూత ట్రస్టు చైర్మన్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ బి. కొండారెడ్డి, ట్రస్ట్ సభ్యులు జింకల రాంగోపాల్ రెడ్డి, ఐవి రాజేష్, సోము రఘునాథ రెడ్డి, కే. రమేష్ రెడ్డి, సంకా సురేష్, బాల నారాయణ రెడ్డి, ఆవుల శివ నాగిరెడ్డి గ్రామస్తులు జక్కిరెడ్డి మల్లారెడ్డి, కే.నాగిరెడ్డి, గాదే నర్సిరెడ్డి, మూల లక్ష్మిరెడ్డి, సాయి శ్రీను, యక్కటి శ్రీనివాసరెడ్డి, బిజ్జాం వెంకట రామిరెడ్డి, గంగుల చంద్రశేఖర్ రెడ్డి, మూల రామకృష్ణ రెడ్డి, మేడగం అంకిరెడ్డి, తమ్మినేని శ్రీను, ఆవుల నాగిరెడ్డి వెంకన్న కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సంవత్సరంలోపే అన్ని సమస్యలకు పరిష్కారం

**ఖమ్మం రూరల్, మన భద్రాద్రి బ్యూరో, జూన్ 23** రాబోయే సంవత్సరంలోపే పాలేరు నియోజక వర్గంలోని అన్ని ప్రధాన సమస్యలకు పరిష్కారం చూపుతానని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. ఖమ్మం రూరల్ మండల పర్యటనలో భాగంగా కైకొండాయిగూడెం , టీఎన్జీవోస్ కాలనీ, సాయి గణేష్ నగర్, సాయి ప్రభాత్ నగర్, నాయుడుపేట, ఆరెంపుల గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో అహర్నిశలు కష్టపడి ఎన్ని ఒడిదుడుకులు వచ్చిన తనను గెలిపించినందుకు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెచ్చుకున్న తెలంగాణలో న్యాయం జరగలేదని ప్రజలు ఇందిరమ్మ రాజ్యం రావాలని పేదవారి ప్రభుత్వం తెచ్చుకున్నారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇందిరమ్మ రాజ్యం వస్తుంది అందరికీ న్యాయం చేస్తామని చెప్పానని తప్పకుండా రాబోయే సంవత్సరం లోపే నియోజక వర్గంలోని ప్రధాన సమస్యలంటిని పరిష్కరించే బాధ్యత తనదని పేర్కొన్నారు. గత పది సంవత్సరాల్లో పేదలకు ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వలేదని విమర్శించారు. రాబోయే మూడు సంవత్సరాల్లో నియోజకవర్గంలోని అర్హులైన పేదలకు ఇళ్లు ఇచ్చే బాధ్యత తనదని తెలిపారు. తమ హయంలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, పెన్షన్ లు ఇస్తామన్నారు. లింక్ రోడ్లన్నీ పూర్తి చేయిస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం లో రైతును రాజు చేయాలనే సంకల్పంతో రాబోయే రెండు నెలల్లోనే 31 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేయబోతున్నామని మరోమారు స్పష్టం చేస్తున్నట్లు చెప్పారు. ప్రతిపక్షాల కాకి గోలను తలదన్నే విధంగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని వివరించారు. గత ప్రభుత్వం లో 7 లక్షల కోట్ల అప్పులు చేసి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కృంగిపోయి కొట్టుకు పోయిందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో గత ప్రభుత్వం చేసిన అప్పులు కట్టాల్సి వస్తుందని తెలిపారు. అదేవిధంగా నాయుడుపేట గ్రామంలో ఖమ్మం రూరల్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అలాగే రుణమాఫీని స్వాగతిస్తూ ఆరెంపుల గ్రామంలో బండి జగదీష్ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ముగిసిన డీఎస్సీ దరఖాస్తుల ప్రక్రియ

**హైదరాబాద్, మన భద్రాద్రి బ్యూరో, జూన్ 23**

తెలంగాణ ఉపాధ్యాయ పోస్టుల డీఎస్సీ దరఖాస్తు ప్రక్రియ ముగిసింది. డీఎస్సీ పరీక్షకు మొత్తం 2,79,956 దరఖాస్తులు వచ్చినట్లు విద్యాశాఖ వెల్లడించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో మొత్తం 11,062 పోస్టుల భర్తీకి విద్యాశాఖ నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. డీఈడీ, బీఈడీ పూర్తిచేసి టెట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారు మాత్రమే డీఎస్సీకి దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. సెకండరీ గ్రేడ్ టీచర్ మరియు స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్నారు. బీఈడీ పూర్తి చేసిన వారు టెట్‌లో ఉత్తీర్ణులైతే స్కూల్ అసిస్టెంట్‌లో రెండు మెథడాలజీ సబ్జెక్టులకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుంది. దాని ప్రకారం ఒక్కో అభ్యర్థి రెండు సబ్జెక్టులకు దరఖాస్తు చేసుకుంటే డీఎస్సీకి పోటీపడే అభ్యర్థుల సంఖ్య 2 లక్షలు ఉంటుందని అంచనా వేస్తున్నారు అధికారులు. ఆ లెక్కన ఒక్కో పోస్టుకు దాదాపు 25 మంది పోటీ పడుతున్నారు. హైదరాబాద్ జిల్లా నుంచి 27,027 దరఖాస్తులు రాగా, నల్గొండ నుంచి 15,610 దరఖాస్తులు వచ్చాయి. 5శాతం స్థానికేతర కోటా ఉండడంతో ఇతర జిల్లాల వారు కూడా హైదరాబాద్ జిల్లాకు దరఖాస్తు చేసుకున్నారు. పెద్దఎత్తున దరఖాస్తులు వచ్చినట్లు అంచనా. మేడ్చల్ జిల్లా నుంచి 2,265 మంది మాత్రమే వచ్చారు. ఆ తర్వాత జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి 2,828 దరఖాస్తులు వచ్చాయి. డీఎస్సీకి ఉచితంగా దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించడంతో టెట్‌లో అర్హత సాధించిన వారిలో 23,919 మంది ఫీజు చెల్లించకుండానే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. జూలై 17 నుంచి 31 వరకు ఆన్‌లైన్‌లో డీఎస్సీ పరీక్షలు జరగనున్న సంగతి తెలిసిందే.పరీక్షకు వారం రోజుల ముందు హాల్ టికెట్లు విడుదలయ్యే అవకాశం ఉంది.

# ఛత్తీస్ ఘడ్ లో బయటపడ్డ మావోయిస్టుల భారీ డంప్

**చర్ల, మన భద్రాద్రి న్యూస్, జూన్ 23**



ఛత్తీస్ ఘడ్, సుక్మా జిల్లాలోని బేజ్జి పోలీస్ స్టేషన్ పరిధిలో కోరాజ్ గూడ అడవి ప్రాంతంలో మావోయిస్టులు ఏర్పాటు చేసుకున్న భారీ డంపును ఆదివారం భద్రతా బలగాలు కనుగొన్నాయి. వివరాలు ఇలా ఉన్నాయి. కోరాజ్ గూడ ధన్నేష్ పురం అటవీ ప్రాంతాల్లో మావోయిస్టుల కదిలికలు ఉన్నట్టుగా పోలీసులకు సమాచారం అందింది. ఈ క్రమంలో బలగాలు మావోయిస్టులను వెతుకుతూ అడవిలోకి వెళ్లారు. అడవి ప్రాంతంలోని కొండల్లో మావోయిస్టుల కార్యకలాపాలను గమనించిన బలగాలు సెర్చ్ ఆపరేషన్ లో భాగంగా మావోయిస్టులను వెతుకుతూ అడవిలోకి వెళ్లారు. భద్రత బలగాలను చూసిన మావోయిస్టులు అక్కడ నుంచి కోరాజ్ గూడ అటవీ ప్రాంతంలోకి వెళ్లిపోవడం జరిగిందని సమాచారం. అనంతరం ఘటన స్థలాన్ని భద్రత బలగాలు పరిశీలించగా నకిలీ నోట్ల తయారీ పరికరాలు, కలర్ ప్రింటర్, మిషన్, ఇన్వర్టర్ మిషన్, కలర్ ఇంక్ బాటిల్లు, రూ. 50, 100, 200, 500 నకిలీ నోట్ల నమూనాలు, పెద్ద సంఖ్యలో తుపాకులను, వివిధ చోట్ల మావోయిస్టులు వైర్ లెస్ సెట్స్, మ్యాగజైన్ పర్స్, మావోయిస్టుల నల్లటి యూనిఫామ్ వస్త్రాలు, పెద్ద మొత్తంలో పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని అధికారులు తెలిపారు.

# కోతుల దాడిలో పలువురికి గాయాలు

**చంద్రుగొండ, మన భద్రాద్రి న్యూస్, జూన్ 23**



మండలంలోని రావికంపాడు గ్రామంలో గత ఐదు సంవత్సరాల నుండి కోతులు విపరీతంగా పెరుగుతున్నాయి. గ్రామస్తులపై దాడి చేసిన సంఘటనలు చాలా ఉన్నాయి. ఇటీవల ఆడవారిపై రక్తం వచ్చేలా గాయపరిచిన సంఘటన, చిన్న పిల్లల్ని గాయపరిచిన సంఘటనలు అనేకం చోటుచేసుకున్నాయి. ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినా వీటినీ కట్టడి చేయలేకపోతున్నారు. ఇటీవల గ్రామపంచాయతీ కార్యదర్శి చొరువతో చింపాంజీ డ్రస్సుతో కోతులను భయపెట్టినా కూడా ఉపయోగం లేకుండా పోయింది. ఆదివారం గ్రామంలో ఉంద్రమెట్ల వెంకటేశ్వర్లు అనే వ్యక్తిని కోతులు తీవ్రంగా గాయపరిచాయి. రావికంపాడు గ్రామం నుంచి అత్యధికంగా కేసు నమోదు అవుతున్నాయని ఆసుపత్రి సిబ్బంది తెలియజేశారు. కోతులని ఇప్పటికైనా అడవులకు పంపే చర్య తీసుకుని గ్రామంలోని మహిళలను, చిన్న పిల్లలను, వృద్ధులను కాపాడాలని గ్రామస్థులు వేడుకుంటున్నారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన గుండాల మండల కాంగ్రెస్



**గుండాల, మన భద్రాద్రి న్యూస్, జూన్ 23**

నాటి వైయస్ పాలనాతీరును గుర్తుచేసిన ప్రజానాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఆదివారం గుండాల మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. తెలంగాణ రైతాంగానికి ఏకకాలంలో సుమారు 31 వేల కోట్ల రూపాయలతో కూడిన రెండు లక్షల పంట రుణమాఫీ చేస్తామని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు గుండాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొడెం ముత్యం చారి నేతృత్వంలో పార్టీ శ్రేణుల సమన్వయంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రాపటానికి పాలాభిషేకం చేశారు. ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామిని నెరవేరుస్తుందని, ఇందిరమ్మ రాజ్యంలోనే ప్రజల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని అన్నారు. రుణమాఫీతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పోంబోయిన ముత్తయ్య, సాయనపల్లి ఎంపీటీసీ కల్తి కృష్ణారావు, నాయకులు ఈసం పాపారావు, వాంకుడుత్ రమేష్, ఈసం సుధాకర్, చాట్ల బుచ్చయ్య, కన్నయ్య, ఈసం చలపతి, సనప రాంబాబు, ఈసం సమ్మయ్య, కల్తి జోగయ్య, తోలెం సాగర్, భూక్యా శ్రీను, మోకాళ్ళ లక్ష్మణ్, జేపీ, తదితరులు పాల్గొన్నారు.

# తొలకరి వర్షానికే అస్తవ్యస్తమైన చాకలిఐలమ్మ నగర్




**మణుగూరు, మన భద్రాద్రి న్యూస్, జూన్ 23**

మణుగూరు మున్సిపాలిటీకి కూత వేటు దూరంలో ఉండి నేటికి అభివృద్ధి నోచుకోని ఐలమ్మ నగర్. చాకలి ఐలమ్మ నగర్ వెళ్లాలంటే ఒకటే దారి, అది కాస్తా వర్షం వస్తే చాలు మునిగిపోతుంది. ఐలమ్మ నగర్ నుండి చేపల మార్కెట్ కి బ్రిడ్జి నిర్మిస్తే వరద వచ్చిన సమస్య పూర్తిగా తీరుతుందని, రాకపోకలకు అంతరాయం ఉండదని గ్రామస్థులు తెలుపుతున్నారు. కులవృత్తి చేసే వారిపై ప్రభుత్వం ఎందుకు ఇంత నిర్లక్ష్యమని, రజకులు అంటే ఎందుకు ఇంత చిన్నచూపు అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ ముందు రాపర్తి ధర్మన్న రజక సంఘ అధ్యక్షుల ఆధ్వర్యంలో రజకులందరూ కలిసి చాకలి ఐలమ్మ నగర్ కాలనీ ఏర్పాటు చేసుకొని నివసిస్తున్నారు. చాకలి ఐలమ్మ నగర్ లో గత ముప్పై సంవత్సరాలుగా సుమారు ముప్పై కుటుంబాలు ఇక్కడ నివసిస్తున్నారు. వీరందరూ కేవలం రజక వృత్తి పైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ఈ సమస్యకు శాశ్వత పరిస్కారం చూపుతారని అక్కడి గ్రామస్థులు దీనంగా ఎదురుచూస్తున్నారు.

# జూన్ 26 న కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి

**-ఐఎఫ్టీయూ జిల్లా నాయకులు యనగంటి రమేష్**



**గుండాల, మన భద్రాద్రి న్యూస్, జూన్ 23**

మండలంలోని కాచనపల్లి సుసేన నగర్ ప్రధాన కూడలిలో ఆదివారం ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కరపత్రాలను ఆవిష్కరించి ప్రచారం నిర్వహిస్తూ ఐఎఫ్టీయూ జిల్లా నాయకులు యనగంటి రమేష్ మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, రాష్ట్రంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టీయూ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జూన్ 26 న భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గతంలో పోరాడి సాధించుకున్న నలభై నాలుగు కార్మిక చట్టాలను కేంద్ర బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లుగా కుదించి, కార్మిక హక్కులను కలరాస్తుందని విమర్శించారు. మోటర్, ఆటో, హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. కనీస వేతనాలు నెలకు ఇరువై ఏడు వేల రూపాయలు ఇవ్వాలని, స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ ధర్నాకు అన్ని రంగాల కార్మికులు కదిలి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ అనుబంధ సంఘ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు అటికం శ్రీను, పూసం కృష్ణ, పూనెం రోహిత్, కంకటి విజయ్, ఎనగంటి లాజర్, అటికం శేఖర్, కీసరి భాస్కర్, కాంపాటి ఆదిత్య, ఎనగంటి చిరంజీవి, కీసరి సురేష్, ఎనగంటి అనిల్, ఎనగంటి ప్రశాంత్, కుంజా జోగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత సకిని రామచంద్రయ్య అనారోగ్యంతో మృతి

**మణుగూరు, మన భద్రాద్రి న్యూస్, జూన్ 23**



మణుగూరులో పద్మ శ్రీ అవార్డ్ గ్రహీత సకిని రామచంద్రయ్య ఆదివారం అనారోగ్యంతో తన స్వగృహంలో మృతి చెందారు. మండల పరిధిలోని బావి కూనవరం గ్రామనికి చెందిన సకినీ రాంచంద్రయ్య కంచుమేళం - కంచుతాళం వాయిస్తూ ఆదివాసీ తెగల కథలు చెప్పే కళాకారులలో చిట్టచివరి వాడిగా ఆయన గుర్తింపు ఉంది. ఆయన మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

# చెరువును తలపిస్తున్న సీసీ రోడ్లు

**పినపాక, మన భద్రాద్రి న్యూస్, జూన్ 23**

మండలంలోని పోతిరెడ్డిపల్లి నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లే మార్గంలోని సీసీ రోడ్డు రెండు అడుగులకు మేరా వర్షం నీటితో నిండిపోయి చెరువును తలపిస్తుంది. గ్రామపంచాయతీ అధికారుల నిర్లక్ష్యం వల్ల సైడ్ డ్రైనేజీల్లో పేరుకుపోయిన బురద మట్టి, చెత్తతో ఎక్కడ పడ్డవాన నీరు అక్కడే నిలిచిపోయాయి. పాఠశాలకు వెళ్లేందుకు పిల్లలు అదే రోడ్డుపై నీళ్లలో నడిచి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. గ్రామపంచాయతీ అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజీ పూడిక తీయాలని లేనిచో అదే రోడ్డుపై గల నీటిలో కూర్చొని ధర్నాకు దిగుతామని పోతిరెడ్డిపల్లి గ్రామ ప్రజలు హెచ్చరిస్తున్నారు.



# కోల్ బ్లాకులను ప్రైవేటు వారికి వేలం వెయ్యొద్దు

**-సీఐటీయూ**

**ఇల్లందు, మన భద్రాద్రి న్యూస్, జూన్ 23**

కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ప్రైవేటీకరణ వేగవంతం చేస్తుందని అందులో భాగంగానే కేంద్ర బొగ్గు గనుల మంత్రి కిషన్ రెడ్డి మన రాష్ట్ర వ్యక్తి అయ్యి ఉండి కూడా దేశంలోని అరవై బొగ్గు బ్లాకులతో పాటు, సింగరేణి బొగ్గు బ్లాకులను వేలం వేయడం అదీ హైదారాబాద్ ను వేదిక చేసుకోవడం లో ఆంతర్యం ఏమిటో అని చూస్తే రాష్ట్రంలో 8 పార్లమెంట్ స్థానాలు గెలుచుకుని తాము ఏమీ చేసినా ప్రజల మద్దతు తమకే ఉన్నదని బీజేపీ మంత్రులు, ఎంపీలు దూకుడు ప్రదర్శిస్తున్న పద్ధతి కనబడుతున్నదని సీఐటీయూ మండల కన్వీనర్ తాళ్లూరి కృష్ణ, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ఇల్లందు బ్రాంచి కార్యదర్శి అబ్బాస్ లు అన్నారు. బొగ్గు బ్లాకుల వేలం వేయడం ఆపాలని వారు డిమాండ్ చేశారు. సోలార్ ప్లాంట్ నాయకుడు ప్రేమ్ సింగ్ అధ్యక్షతన వహించగా శంకర్, సిరాజ్ అహ్మద్, మహమూద్, లక్ష్మణ్, రాము, పవన్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




# సింగరేణి సొమ్ము వృథా అవుతుంది

**-సీఐటీయూ**




**ఇల్లందు, మన భద్రాద్రి న్యూస్, జూన్ 23**

సీఐటీయూ మండల కమిటీ సమావేశంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నభీ ఆదివారం పాల్గొని మాట్లాడుతూ ఒక వైపు కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాకులను వేలం వేస్తూ సింగరేణిని దెబ్బ కొడుతుంటే మరోవైపు సింగరేణి సంస్థ అభివృద్ధి, రోడ్లు ఫ్లై ఓవర్ లు నిర్మిస్తున్న నేపథ్యంలో ప్రమాణాలు పాటించని పరిస్థితులు కనబడుతున్నాయని అన్నారు. మహబూబాబాద్ రోడ్డుపై ఇరువై కోట్ల రూపాయలతో నిర్మించిన ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై నుండి నడి రోడ్డుపై నీళ్ళు కారి వరద ఏర్పడుతున్నదని, దానిపై సింగరేణి విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ, సుల్తానా, చందర్, ఈసం పద్మ, ఐలమ్మ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులకు గుర్తింపు నివ్వాలి





**భద్రాచలం, మన భద్రాద్రి బ్యూరో, జూన్ 23**

గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం తగిన గుర్తింపు కల్పించాలని, ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందించేందుకుసహకరించాలని తెలంగాణ గ్రామీణ వైద్యుల సహాయకసంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బి వెంకటేశ్వరరావు (బి.వి.ఆర్ )ఖమ్మం జిల్లా కార్యదర్శి వి, వీరాచారి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పి వెంకట్రావు ప్రధాన కార్యదర్శి నటరాజ్ ఉపాధ్యక్షులు కాటా సత్యం అన్నారు. ఆదివారం భద్రాచలం పట్టణంలో జరిగిన గ్రామీణ వైద్యుల సహాయక సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విస్తృత సమీక్ష సమావేశం నాకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బివిఆర్ ప్రసంగించారు. గ్రామీణ వైద్యులు రాత్రిపగలు తేడా లేకుండా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న గ్రామీణ వైద్యులను ప్రభుత్వము గుర్తించాలని, ప్రభుత్వం తగిన గుర్తింపునిచ్చి ప్రోత్సహించకపోవడం సరైంది కాదన్నారు. గ్రామీణ వైద్యులపై నిత్యం దాడులు జరుగుతుండడం వలన గ్రామీణ ప్రాంత ప్రజలు వైద్యము అంత ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు. ప్రతి గ్రామీణ వైద్యులు గత 20 నుండి 30 ఏళ్లుగా అనుభవంతో ప్రజలకు వైద్య సేవలందిస్తూ ప్రజలు ఇస్తున్న సహాయ సహకారాలతో జీవనం సాగిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో గ్రామీణ వైద్యులను తమ వైద్య సేవలు నిలిపివేయాలని ప్రభుత్వం, సంబంధిత అధికారులు ఆదేశించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గ్రామీణ వైద్యులు అందిస్తున్న సేవలపై పునరాలోచన చేసి తక్షణమే గ్రామీణ వైద్యులపై నిర్వహించే దాడులు నిలిపివేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం, గ్రామీణ వైద్యులు మండల అధ్యక్షులు కాటా సత్యం, మండల కార్యదర్శి ఆర్ వెంకట్, మండల ఉపాధ్యక్షులు చారి, కోశాధికారి వెంకన్న, మోహన్, మేరీ, లక్ష్మి సాయి, కృష్ణ సాయి, వాజేడు, వెంకటాపురం, చర్ల, దుమ్ముగూడెం, కరకగూడెం, బయ్యారం, అశ్వాపురం, పినపాక, బూర్గంపాడు మండలాల ఏజెన్సీ ప్రాంతాలలో గ్రామీణ సేవలందిస్తున్న గ్రామీణ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ సకిని రామచంద్రయ్య పార్థివ దేహానికి నివాళులర్పించిన జడ్పిటిసి దంపతులు

**మణుగూరు, మన భద్రాద్రి బ్యూరో, జూన్ 23**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం, బావి కూనవరం గ్రామానికి చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత సకిని రామచంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి మృతుని పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం బాధిత కుటుంబ సభ్యులను బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, రామ కొండారెడ్డి దంపతులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు గ్రహీత సకిని రామచంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు మనోధర్యం ప్రసాదించాలని ఆ భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పోతిరెడ్డి గోవింద రెడ్డి, పలువురు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు నెలలకే రైతు రుణమాఫీ చేయడం చారిత్రాత్మక విషయం

**తాండ్ర ప్రభాకర్**

**ములకలపల్లి, మన భద్రాద్రి న్యూస్, జూన్ 23**



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన ఆరు నెలలకే రైతు రుణమాఫీ చేయడం చారిత్రాత్మక విషయమని ఆదివారం ములకలపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ అన్నారు. మే 6 2022 నాడు వరంగల్ వేదికగా లక్షలాది మంది రైతులకు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ అని, రెండు లక్షల రైతు రుణమాఫీ ఒకే దాఫాలో చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్ శుక్రవారం ప్రకటించడం హర్షనీయమని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే తప్పనిసరిగా అమలు చేసి తీరుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## భద్రాచలం త్రివేణి పాఠశాల విద్యార్థిని భవ్య శ్రీ జాతీయ స్థాయికి ఎంపిక



**భద్రాచలం, మన భద్రాద్రి బ్యూరో, జూన్ 23**

భద్రాచలం పట్టణంలోని త్రివేణి పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని పారెల్లి భవ్యశ్రీ పదవ తరగతి ఇన్స్పైర్ మనక్ సైన్స్ ఎగ్జిబిషన్ యందు జాతీయస్థాయికి ఎంపికైనది. ఇన్స్పైరీ మనక్ 2022- 23 సంవత్సరానికి గాను జరిగిన సైన్స్ ఎగ్జిబిషన్లో రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎంపిక అవ్వడం జరిగింది. ఈ విద్యార్థిని పారెల్లి భవ్య శ్రీ 2023-24 సంవత్సరంలో త్రివేణి పాఠశాలలో పదో తరగతి 10 జిపిఏ సాధించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఒకే సంవత్సరం రెండు విజయాలను సొంతం చేసుకున్న భవ్యశ్రీ ని త్రివేణి పాఠశాల అధ్యాపక బృందం ఆదివారం నాడు పాఠశాల ఆవరణలో సత్కరిచ్చి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జంగాల మంజుల మాట్లాడుతూ భవ్య శ్రీ సాధించిన ఈ విజయంతో భద్రాచలంత్రివేణి పాఠశాల కీర్తి రాష్ట్ర స్థాయి నుంచి జాతీయస్థాయికి వెళ్లిందని హర్షం వ్యక్తం చేశారు.అదే విధంగా త్రివేణి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అందరూ భవ్యశ్రీని స్ఫూర్తిదాయకంగా తీసుకొని భద్రాచలం త్రివేణి పాఠశాలకు మరియు తల్లిదండ్రులకు, భద్రాచలం పట్టణానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చే విధంగా కష్టపడి ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో బాబురావు , వైస్ ప్రిన్సిపాల్ విమలాదేవి ,అకాడమీ ఇన్చార్జి నరేష్, క్యాంపస్ ఇన్చార్జి సందీప్ రెడ్డి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు భవ్యశ్రీ కి శుభాభినందనలు తెలియజేశారు. అదే విధంగా భవ్యశ్రీ కి గైడ్ టీచర్స్ గా వ్యవహరించిన నాగలక్ష్మి మరియు వాణి మేడం లకు ధన్యవాదాలు తెలియజేశారు. మరియు భవ్య శ్రీ తల్లితండ్రులైన శ్రీనివాస్ సునీతలను అభినందించారు.

## రామచంద్రయ్య మృతికి మంత్రి పొంగులేటి సంతాపం

**ఖమ్మం, మన భద్రాద్రి బ్యూరో, జూన్ 23**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలానికి చెందిన పద్మశ్రీ అవార్డ్ గ్రహీత " సకిని రామచంద్రయ్య" అనారోగ్యంతో వారి స్వగృహంలో ఆదివారం మృతి చెందడం పట్ల తెలంగాణ రెవెన్యూ, గృహ, నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు.

## విశ్వ సమాజం ఆవిర్భావ సభను జయప్రదం చేయండి



**మహబూబాబాద్, మన భద్రాద్రి న్యూస్, జూన్ 23**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద విశ్వ సమాజం ఆవిర్భావ సభ పోస్టర్ ను ఆదివారం జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి లింగంపల్లి దయానంద్, తెలంగాణ పీపుల్స్ జేఏసీ జిల్లా కన్వీనర్ మామిడాల సత్యనారాయణ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ భూమి, గాలి, నీరు, అగ్ని, ఆకాశం అనే పంచ భూతాలు ప్రకృతి ఆధారంగా, మానవ జీవన విధానంలో మార్పులను స్వాగతించడం ద్వారా నవ సమాజ నిర్మాణానికి విశ్వ సమాజం కృషి చేస్తుందన్నారు. వరంగల్ లో జూన్ 30 న నిర్వహించనున్న విశ్వ సమాజం ఆవిర్భావ సభలో ముఖ్యఅతిథిగా ప్రజా కవి జయరాజు, ప్రధాన వక్తగా కవి, విమర్శకుడు గుంటూరు లక్ష్మీ నరసయ్య పాల్గొననున్నారన్నారు. జూన్ 30 న జరగనున్న విశ్వ సమాజం ఆవిర్భావ సభలో ప్రకృతి వాదులు, ప్రజాస్వామ్యవాదులు కవులు, కళాకారులు, మేధావులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వ సమాజం వ్యవస్థాపకులు విశ్వ జంపాల, నోపా అధ్యక్షులు యలమందల కృష్ణ ప్రసాద్, ప్రభుత్వ గెజిటెడ్ లెక్చరర్ల సంఘం జిల్లా కన్వీనర్ వేముల రవీందర్, విశ్వ సమాజం నిర్వాహకులు బాజె సైదులు, భూక్యా సత్యనారాయణ, రాధాకృష్ణ, శ్రీను గౌడ్, అక్కెర బ్రహ్మ చారి, కొట్టే రంజిత్ కుమార్, ఇరుగు మనోజు, ఇంగిలి రాజు, చైన్ సాంబ శివరావు, కాత్రేవుల మహేష్, కూరపాటి సతీష్, వల్లపు నగేష్, అంబాల కుమార్, ఇన్నారపు అనిల్, ఎండీ జావిద్, మహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడరుగా ఎంపీ వద్దిరాజు



**ఖమ్మం, మన భద్రాద్రి న్యూస్, జూన్ 23**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడరుగా పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆదివారం నియమించారు. ఆయన ఇటీవలే పార్టీ అధ్యక్షులు కేసీఆర్ ఆశీస్సులతో రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైన విజయం తెలిసిందే. బీసీ వర్గానికి చెందిన ఎంపీ రవిచంద్రను పార్లమెంటరీ పార్టీ ఉప నేతగా నియమించడం పట్ల బీఆర్ఎస్ శ్రేణులు, బీసీలతో పాటు అన్ని వర్గాల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఆయన ఏ సందర్భంగా హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

# మోధీ కార్పోరేట్ల కాపలాదారు

**-దేశంలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలు**
**-కార్మిక హక్కులను కాలరాస్తున్న పాలకులు**
**-ఎర్రజెండాలే అండా, దండా**
**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని**






**బూర్గంపహాడ్, మన భద్రాద్రి న్యూస్, జూన్ 23**
ప్రధాని నరేంద్ర మోధీ కార్పోరేట్ల కాపలాదారునిగా మారారని, మత విద్వేషాలకు కేంద్రబిందువైన బీజేపీ చేతిలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతోందని ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మండల పరిధిలోని సారపాక తాళ్లగొమ్మూరులో ఏఐటీయూసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రెండవ మహాసభలను కడారు వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. సభా ప్రాంగణంలో ఏఐటీయూసీ జెండాను సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ఎగురవేశారు. అనంతరం అమరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ప్రధాని మోధీకి కార్మికులంటే చులకన భావమని, అందుకే పోరాడి సాధించుకున్న నలభై నాలుగు కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి వారి హక్కులను కాలరాస్తున్నారని మండిపడ్డారు. దేశానికి స్వాతంత్ర్యం రాకముందే ఏఐటీయూసీ కార్మిక సంఘంగా ఉందని, ఆనాటి నుండి నేటి వరకు కార్మికుల పక్షాన అలుపెరగని పోరాటం చేస్తోందన్నారు. హక్కులు సాధన కోసం కార్మిక లోకం నిప్పుకనెకలై పోరాటాలు చేయాల్సిన తరుణం మరో సారి ఆసన్నమైందన్నారు. కేంద్రంలో మూడోసారి అధికారం చేపట్టిన బీజేపీ ప్రభుత్వం సింగరేణి బొగ్గు గనులను వేలం వేసేందుకు కుట్రలు చేస్తోందని, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ కేంద్రంగా ఇందుకు కుట్రలు జరుగుతున్నాయని, దీనిని తిప్పికొట్టాలన్నారు. చట్టసభల్లో వందల కోట్లకు అధిపతులు, నేరగాళ్లు ఉన్నారని, ధనవంతులకు అనుకూలంగా చట్టాలను తయారు చేస్తున్నారని అన్నారు. సంఘాలు పెట్టుకునే అవకాశం, నిరసనలు తెలిపే హక్కు మాయమైపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కార్మిక సంఘాలే లేకుండా చేసే ప్రయత్నాలు చేశారన్నారు. ఇది కర్మాగారాల జిల్లా అని సింగరేణి, ఆర్టీసీ, బీపీఎల్, నవభారత్, ఎన్ఎండీసీ, హెవీవాటర్ ప్లాంట్, ఫిమాకేం, బ్యాంకు, ఎల్ఐసీ, పోస్టల్, టెలికాం, గ్రామపంచాయితీ, మున్సిపల్, వీఓఏ, రెండవ ఏఎన్ఎం, కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్, మిషన్ భగీరథ, అంగన్వాడీ, ఆశ, హమాలీ, భవన నిర్మాణ రంగానికి చెందిన వేలాది మంది కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ సమరశీల పోరాటాలు నిర్వహిస్తోందని పేర్కొన్నారు. దేశ రక్షణ, కార్మిక హక్కుల పరిరక్షణ ఎర్రజెండాలతోనే సాధ్యమన్నారు. కార్మికుల కోసం పోరాడే అనేక సంఘాలు ఉన్నాయని, వారి సిద్ధాంతాలు వేరైనప్పటికీ పోరాటం ఒక్కటే అన్నారు. కార్మిక లోకం ఆర్థిక పోరాటంతో పాటు రాజకీయ చైతన్యాన్ని అలవర్చుకోవాలన్నారు. తొలినాళ్ల నుండి ఇప్పటి వరకు ఎందరో మేధావులు కార్మిక హక్కుల సాధన, పరిరక్షణ కోసం ఎన్నో త్యాగాలు చేసి మార్గదర్శకులయ్యారని, వారిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఎర్రజెండాలు నిరంతరం కార్మికులకు అండగా ఉంటాయని, కానీ ఆ జెండాలన్నీ ఒక్క తాటిపైకి వచ్చి ఏక జెండాగా మారాలని, అప్పుడే మనం అనుకున్న రాజ్యస్థాపన జరుగుతుందని కూనంనేని అన్నారు. అనంతరం ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు మాట్లాడుతూ కార్మిక హక్కులు సాధించబడాలంటే పోరాటాలే శరణ్యమని అన్నారు. ఏఐటీయూసీతో కార్మిక వర్గానికి ఎంతో మేలు చేకూరిందని, నేడు అనేక సంఘాలు కార్మిక హక్కులకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయన్నారు. దేశంలో ఎవరు అధికారంలో ఉన్నప్పటికీ కార్మికులకు అన్యాయం జరిగే చర్యలకు పూనుకుంటూ ఏఐటీయూసీ చూస్తూ ఊరుకోదన్నారు. చాలీచాలని వేతనాలతో అనేక సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు వెట్టి చాకిరీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పాలకుల వల్ల పెట్టుబడిదారులకు మేలు, కార్మికులకు అన్యాయం జరుగుతుందన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ పదేళ్లుగా బొగ్గు పరిశ్రమను ప్రైవేటు పరం చేసేందుకు కేంద్రం కుట్రలు చేస్తోందని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తాజాగా బొగ్గు గనులను వేలం వేసేందుకు హైదరాబాద్ కేంద్రంగా పావులు కదుపుతున్నారని అన్నారు. బొగ్గు పరిశ్రమపై ఆధారపడి లక్షలాది మంది కార్మికులు, వారి కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని, పాలకుల వ్యతిరేక విధానాలకు నిరసనగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఏళ్ల తరబడి ఆర్టీసి కార్మికులకు అన్యాయానికి గురవుతున్నారని, వారి శ్రమను సంస్థ కారుచౌకగా దోచుకుంటోందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం బొగ్గుగని కార్మికులతో పాటు ఆర్టీసీ కార్మికులు సైతం విధులు బహిష్కరించి ముప్పై ఐదు రోజులపాటు సమ్మె చేశారని గుర్తు చేశారు. పారిశ్రామిక ప్రాంతమైన కొత్తగూడెం జిల్లాలో సిపిఐ నుండి కొత్తగూడెం నియోజక వర్గానికి ఎమ్మెల్యేగా ఉండటం కార్మికుల అదృష్టమని, కార్మిక సమస్యలను చట్ట సభల్లో వినిపించే అవకాశం ఉందని, ప్రభుత్వంలో సిపిఐ కూడా భాగమే కావడంతో సమస్యలు పరిష్కరించుకునేందుకు వేదిక దొరికిందన్నారు. అనంతరం నాయకులు బొల్లోజు అయోధ్య, పాకలపాటి వెంకటేశ్వరరావు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు, భద్రాద్రి జిల్లా కార్యదర్శి నరాటి ప్రసాద్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు సరెడ్డి పుల్లారెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముత్యాల విశ్వనాథం, బీకేఎంయూ జిల్లా అధ్యక్షులు రేసు ఎల్లయ్య, గిరిజన సమాఖ్య రాష్ట్ర నాయకులు కల్లూరి వెంకటేశ్వరరావు, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, శ్రామిక మహిళా ఫోరం రాష్ట్ర నాయకురాలు సీహెచ్ సీతామహాలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వా సంఘం మండల అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక



**చర్ల, మన భద్రాద్రి న్యూస్, జూన్ 23**
మండల ఐద్వా అధ్యక్ష కార్యదర్శులను ఆదివారం మండల కేంద్రంలోని బీఎస్ రామయ్య భవనంలో ఐద్వా జిల్లా కార్యదర్శి మండలపు జ్యోతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. ఐద్వా మండల నూతన అధ్యక్షురాలిగా తాటి నాగమణి, కార్యదర్శిగా పొడుపు గంటి సమ్మక్కను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి మండలపు జ్యోతి, మండల అధ్యక్షురాలు తాటి నాగమణి, కార్యదర్శి పొడుపుగంటి సమ్మక్క మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా అనేక సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులను కోరారు. ఈ సందర్భంగా మండలపు జ్యోతి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, ఎన్నో ఏళ్లుగా వస్తున్న మానవాత సంస్కృతికి వ్యతిరేకంగా పోరాడాలని, స్త్రీల పాత్ర సమాజ అభివృద్ధిలో కీలకమని అన్నారు. పిల్లల్ని చిన్నతనం నుంచే సమానంగా పెంచాలని, అన్ని అవకాశాలు కల్పించాలని ఆడపిల్లలను తక్కువగా చూడొద్దన్నరు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైనటువంటి మహిళా సంఘం సభ్యులు సోయం రమాదేవి, పూస భద్రకేళి, అల్లం రాజేశ్వరి, సోడి నాగమణి, ఈసంపల్లి గోపమ్మ, చింతకాయల లావణ్య, పలక సూరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు సమృద్ధిగా కురవాలని దేవుడికి గ్రామస్థుల అభిషేకం



**చంద్రుగొండ, మన భద్రాద్రి న్యూస్, జూన్ 23**
మండలంలోని బెండలపాడు గ్రామంలో ఉన్న ముత్యాలమ్మ తల్లి, బొడ్రాయి, ఆంజనేయస్వామి విగ్రహాలకు ఆదివారం నీటి బిందెలతో నీళ్ల పోసి నైవేథ్యాలు సమర్పించారు. గ్రామంలోని మహిళలందరూ బోనాలు తయారు చేసి ముత్యాలమ్మకు, బొడ్రాయి, దేవతామూర్తులకు నైవేథ్యం సమర్పించారు. గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని, గ్రామంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో తేజావత్ బాబు, బాలు, రమేష్, వెంకన్న, లగుపతి, సక్రు, గ్రామస్థులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోనును బాధితునికి అందజేసిన ఎస్సై

**టేకులపల్లి, మన భద్రాద్రి న్యూస్, జూన్ 23**
మూడు నెలల క్రితం ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో పోగొట్టుకున్న మొబైల్ ఫోను టేకులపల్లి పోలీసులు రికవరీ చేసి ఆదివారం బాధితునికి ఎస్సై సైదా రవూఫ్ అందజేశారు. బేతంపూడి గ్రామపంచాయితీ పరిధిలోని వెంకట్యాతండా గ్రామానికి చెందిన అంగోత్ భాస్కర్ అనే వ్యక్తి మూడు నెలల క్రితం తన మొబైల్ ఫోనును పోగొట్టుకున్నాడు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఫోనును రికవరీ చేసి ఎస్సై రవూఫ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# మాదిగల ఆత్మగౌరవ కవాతు ర్యాలీని జయప్రదం చేయండి

**– వంగూరి ఆనందరావు మాదిగ**



**తిరుమలాయపాలెం, మన భద్రాద్రి న్యూస్, జూన్ 23** మాదిగల ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ వంగూరి ఆనందరావు మాదిగ పిలుపునిచ్చారు. తిరుమలాయపాలెం మండలం కేంద్రంలో పాలేరు నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు చింతిరాల నాగభూషణం మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వంగూరి ఆనందరావు మాదిగ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 30 వరకు పాలేరు నియోజకవర్గ పరిధిలోని నేలకొండపల్లి, కూసుమంచి తిరుమలాయపాలెం, ఖమ్మం రూరల్ మండల కేంద్రాల్లో మాదిగల ఆత్మగౌరవ కవాతు ర్యాలీ నిర్వహించాలని పిలుపునిచ్చి, జులై ఆరవ తేదీ వరకు ఆయా గ్రామాలలో జెండాలు ఎగరవేసి ఆత్మగౌరవ ర్యాలీకి సంసిద్ధం కావాలని, గ్రామాలలోని ప్రతి ఒక్క మాదిగ ఈ సభకు హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర సీనియర్ నాయకులు బచ్చలకూర వెంకటేశ్వర్లు మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు పైడి కత్తుల ఈదయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా మండల నాయకులు కనకం జనార్ధన్ మాదిగ, తోళ్ళ వెంకన్న మాదిగ, తోళ్ళ సురేష్ మాదిగ, పగిడిపల్లి బాబు మాదిగ, మాదాసు వెంకన్న మాదిగ, వషపొంగు మల్లయ్య మాదిగ, రాంబాబు మాదిగ, బాబురావు మాదిగ, బండ్ల నాగేశ్వరరావు మాదిగ, సిహెచ్ నాగేశ్వరావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న మంత్రి పొంగులేటి..!





**- ప్రమాదంలో గాయపడిన వారిని హుటాహుటిన ఆసుపత్రికి తరలింపు**

**మన భద్రాద్రి వెబ్ డెస్క్, జూన్ 23**

గాయపడిన వారికి సహాయం చేసి తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన మనవత్వాన్ని చాటుకున్నారు. పలు కార్యక్రమాల్లో భాగంగా ఆయన ఇవ్వాళ ఖమ్మం జిల్లాలో పర్యటించారు. పర్యటన అనంతరం ఆదివారం సాయంత్రం కూసుమంచి నుంచి హైదరాబాద్ వెళు తున్నారు. ఈ క్రమంలో సూర్యాపేట జిల్లాలోని చివ్వెంల మండల కేంద్రంలో కారుని ప్రమాదవశాత్తు బైక్ ఢీకొట్టింది. ఈ ఘటనలో బైక్ పైన ప్రయాణిస్తున్న వాహనదారుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. సంఘటనను గమనించిన మంత్రి పొంగులేటి హుటాహుటిన తన కన్వాయిని ఆపి వెళ్లి చూశారు. గాయాలై రోడ్డు మీద పడి ఉన్న వ్యక్తిని చలించిపోయారు. వెంటనే తన కన్వాయిలోని ఓ వాహనంలో క్షతగాత్రున్ని ఎక్కించి, స్థానికంగా ఉన్న ఆస్పత్రికి తరలించాలని సూచించారు. కుమారుడు గాయాల పాలు కావడంతో రోదిస్తున్న తల్లిని మంత్రి ఓదార్చారు. స్థానిక ప్రజలు, క్షతగాత్రుని కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పొంగులేటి అక్కడి నుంచి హైదరాబాద్ బయలుదేరారు.

# నేడు తెలంగాణ ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు



**హైదరాబాద్, మన భద్రాద్రి బ్యూరో, జూన్ 23**

తెలంగాణలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు రేపు (జూన్ 24న) విడుదల కానున్నాయి. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలకు సంబంధించి బోర్డు అధికారులు కసరత్తు పూర్తి చేశారు. ఇప్పటికే మూల్యాంకాన ప్రక్రియ పూర్తయ్యింది. సాంకేతికపరమైన అంశాలను పరిశీలన సైతం పూర్తవ్వడంతో సోమవారం మధ్యహ్నం 2 గంటలకు విడుదల చేయనున్నట్లు ఇంటర్ బోర్డు ప్రకటించింది. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షకు దాదాపు దాదాపు నాలుగున్నర లక్షల మంది విద్యార్థులు హాజరైనట్లు సమాచారం. వీరిలో పరీక్షల్లో ఫెయిలైన వారితో పాటు ఫస్టియర్‌లో ఇంప్రూవ్‌మెంట్ కోసం రాసిన విద్యార్థులూ ఉన్నారు. కాగా, తెలంగాణ రాష్ట్రంలో మే 24 నుంచి జూన్ 3వ తేదీ వరకు ఈ పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. ఆయా తేదీల్లో ఉదయం 9 నుంచి 12 వరకు ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు.. మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 వరకు సెకండియర్ పరీక్షలు నిర్వహించారు. అలాగే, జూన్ 4 నుంచి 8వ తేదీ వరకు ఉదయం 9 నుంచి 12 వరకు, మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించారు.

# ప్రజావాణీ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరుకావాలి

## –జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం, మన భద్రాద్రి న్యూస్, జూన్ 23**

సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించనున్న ప్రజావాణీ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని ఆదివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ప్రజలు తమకున్న సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమం సోమవారం ఉదయం 10.30 గంటలకు ప్రారంభమవుతుందని ఆయన పేర్కొన్నారు.




# ఆరు నెలలకే రైతు రుణమాఫీ చేయడం చారిత్రాత్మకం



**చంద్రుగొండ, మన భద్రాద్రి, జూన్ 23**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చంద్రుగొండ మండలంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాలోత్ బొజ్య నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలలకే రైతు రుణమాఫీ చేయడం చారిత్రాత్మకమని అన్నారు. 06.05.2022 నాడు వరంగల్ వేదికగా లక్షలాది మంది రైతులకు శ్రీ రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ. రెండు లక్షల రైతు రుణమాఫీ ఒకే దాఫాలో చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్ నిన్న ప్రకటించడం హర్షనీయమని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే తప్పనిసరిగా అది అమలు చేసి తీరుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఎమ్మెల్యే పాయాన్ని పరామర్శించిన బూర్గంపహాడ్ కాంగ్రెస్ నాయకులు




**మణుగూరు, మన భద్రాద్రి బ్యూరో, జూన్ 23**

పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు, అభిమాన నాయకులు పాయం వెంకటేశ్వర్లు మాతృమూర్తి కీర్తిశేషులు పాయం రాములమ్మ చిత్రపటానికి నివాళులర్పించి ఎమ్మెల్యే పాయాన్ని బూర్గంపహాడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భజన ప్రసాద్ కుమార్, బిజ్జం వెంకటేశ్వర రెడ్డి తదితరులు పరామర్శించారు.

# నేడు ఢిల్లీకి వెళ్లనున్న సీఎం రేవంత్ రెడ్డి..!

**హైదరాబాద్, మన భద్రాద్రి బ్యూరో, జూన్ 23**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు ఢిల్లీలో పర్యటించనున్నారు. సోమవారం నుంచి పార్లమెంట్ సమావేశాలు జరగనున్నాయి. మొదటి రెండు రోజులు కొత్తగా ఎంపికైన లోక్ సభ సభ్యుల ప్రమాణ స్వీకారం కొనసాగనున్నది. ఈ కార్యక్రమానికి సీఎం హాజరు కాబోతున్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ఢిల్లీలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. ఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అయి రాష్ట్రాభివృద్ధిపై చర్చించి పలు సమస్యలపై వినతి పత్రాలు ఇచ్చే అవకాశం ఉంది. అలాగే ఏఐసీసీ పెద్దలతోనూ భేటీ అయి కేబినెట్ విస్తరణ, నామినేటెడ్ పదవుల భర్తీ, పీసీసీ అధ్యక్షుడి ఎంపికపై పార్టీ పెద్దలతో చర్చించనున్నట్లు తెలుస్తోంది. రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన నేపథ్యంలో పార్టీలో పదవులు ఆశిస్తున్న ఆశావాహుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి.